క్లుప్తంగా

సొంత నిధులతో డ్రైనేజీ



బాన్సువాడ టౌన్: మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ రోహిత్ తన సొంత నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులను చేయించారు. ఇస్లాంపూరలో మురికి నీరు నిల్వ ఉండి కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన డ్రైనేజీ నిర్మాణ పనులకు సొంత నిధులు ఖర్చు చేయడాన్ని స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందడంతో అధికారులు తన వార్డుకు నిధులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. చేసేది ఏమీలేక సొంత నిధులతో పనులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

త్వరితగతిన పనులు

ఎల్లారెడ్డి: బస్టాండ్ నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని మున్సిపల్ కౌన్సిలర్లు కాంట్రాక్టర్‌కు సూచించారు. శుక్రవారం ఎల్లారెడ్డి బస్టాండ్ ఆవరణలో చేపడుతున్న పనులను వారు పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలకంఠం, పద్మ శ్రీకాంత్, అల్లం శ్రీను తదితరులు ఉన్నారు.

రైస్‌మిల్‌ను మూయించాలి

పిట్లం: నివాసాల మధ్యన రైస్‌మిల్ ఉండటంతో వాటి ద్వారా వచ్చే ధూళి దుమ్ముతో పలువురు రోగాల బారిన పడుతున్నారని వాటిని వెంటనే మూయించాలని ఇస్లాంపూర కాలనీ వాసులు శుక్రవారం తహసీల్దార్ రాంమ్మోహన్ రావుకు వినతిపత్రం అందజేశారు. విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

పౌష్టికాహారం పంపిణీ

కామారెడ్డి టౌన్: ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా ఆస్పత్రిలో క్షయవ్యాధి బాధితులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి సహకారంతో పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టీబీ సమన్వయ కర్త శోభారాణి, డీపీసీ నీలిమ, చంద్రకాంత్, శ్రీనివాస్, శ్రీకాంత్, బీజేవైఎం నాయకులు వేణు, రాజేష్, రాజగోపాల్, శ్రావన్, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ



మద్నూర్: మండలానికి నియమితులైన ఎస్సై కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని ఎస్సై ప్రజలకు సూచించారు.

సామూహిక శ్రీమంతం

బీబీపేట: మండలంలోని ఉప్పర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ బాలమణి గర్భిణులకు పండ్లు, పూలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకంగా పౌష్టికాహారాన్ని అందజేస్తోందని ఆమె పేర్కొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

పిట్లం: రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసరి సావిత్రి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు విజయ్, మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

బీబీపేట: మండలంలోని తుజాల్‌పూర్ ఉన్నత పాఠశాలకు ఆజాద్ ఫౌండేషన్ అధ్వర్యంలో శుక్రవారం 25 కుర్చీలు, 5 బీరువాలు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అగ్గి రవీందర్, పప్పుల కృష్ణ, ప్రభాకర్, సురేష్, యాదగిరి పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

పిట్లం: నర్సరీల్లో ఉన్న ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు గ్రామ కార్యదర్శి యాదగిరికి సూచించారు. పిట్లంలో ఏర్పాటు చేసిన నర్సరీని శుక్రవారం ఆయన పరిశీలించి మొక్కలకు నీళ్లు పట్టారు.

మాచారెడ్డి: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రమోద్‌కుమార్ సూచించారు. మండలంలోని లచ్చాపేట గ్రామంలో వాటరింగ్ డే సందర్భంగా ఆయన మొక్కలకు నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఏపీవో సాయిబాబా, ఈసీ మహేశ్, పంచాయతీ కార్యదర్శి దినేష్ ఉన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో శుక్రవారం వాటరింగ్ డే కార్యక్రమం సందర్భంగా ఎంపీవో ప్రకాష్ నర్సరీలో మొక్కలకు నీరు పోశారు.

స్పీకర్‌కు శుభాకాంక్షలు

నిజాంసాగర్: అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే, మాజీ జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ ఆవరణలోని వారు స్పీకర్ ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం అభినందనలు తెలియజేశారు.

భూసారం.. నిస్సారం..

- విచ్చలవిడిగా రసాయన ఎరువుల వినియోగం
- జాగ్రత్తలు పాటించాలంటున్న వ్యవసాయ శాఖ అధికారులు



వరికి పురుగుమందు పిచికారి చేస్తున్న రైతు



పొలంలో చల్లేందుకు రసాయన ఎరువులను సిద్ధం చేస్తున్న రైతులు

బాన్సువాడ రూరల్: పంట పొలాలకు రైతులు విచ్చల విడిగా రసాయన ఎరువులను వినియోగిస్తున్నారు. దీంతో భూసారం తగ్గిపోతోంది. అవసరమైన మేరకు కాకుండా అధిక దిగుబడులు వస్తాయనే ఆశతో ఎరువులు, పురుగుల మందులను ఎక్కువగా వాడుతున్నారు. లైసెన్సు పొందిన దుకాణాల నుంచే విత్తనాలు, మందులు, ఎరువులు కొనుగోలు చేయాలని, వాటిని తప్పకుండా రసీదులు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నా రైతులు పెద్దగా పట్టించుకోవడం లేదు. రైతులకు మండల వ్యవసాయశాఖ కమల కిషన్ చేస్తున్న సూచనలు ఇలా..అధికంగా రసాయన ఎరువుల వాడకం వల్ల పంటలకూ నష్టమే. సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపితే నకిలీ ఎరువులు, పురుగుల మందుల బెడద ఉండదు. పంటకు తెగులు సోకితే వ్యవసాయ అధికారులను పంట పొలాలకు తీసుకెళ్లి చూపించి వారి సూచన మేరకే పురుగుల మందులను పిచికారి చేయాలి. కొనుగోలు చేసే ముందు మందుపేరు, రూపం, శాతం, పరిమాణం, జాగ్రత్తలు, విరుగుడు తయారు చేసిన సంస్థపేరు, గడువు లాంటి వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలి. లేబుల్ లేని డబ్బాలు, సీసాలు, ప్యాకెట్లు కొనుగోలు చేయకూడదు. సీల్ లేని మందులను కొనరాదు. చెలామణిలో ఉన్న ఎరువులు, పురుగల మందులను పోలిన ప్రత్యామ్నాయ పేర్లతో విక్రయాలు జరుగుతుంటాయి. జాగ్రత్తగా గమనించాలి. ఒక్కోసారి తక్కువ ధరకే ఎరువులు, పురుగుల మందులు అంటూ పల్లెల్లోకి వ్యాపారులు వస్తుంటారు. నాణ్యతను నిర్ధారించిన తర్వాతే కొనుగోలు చేయాలి. ఎరువులు కొనేముందు ఉత్పత్తిదారుడి పేరు ఉందోలేదో గమనించాలని తెలిపారు.

'ముస్లింలకు సీఎం కేసీఆర్ మోసం'



మాట్లాడుతున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ

కామారెడ్డి టౌన్: ముస్లింలకు 12 శాతం వరకు రిజర్వేషన్లు పెంచుతామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేశారని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని వికాస్‌నగర్ కాలనీలోని వహిదియా మజీద్ కమిటీ సభ్యులు శుక్రవారం అయన్ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్లలో కోత విధించి అనధికారికంగా 3 శాతమే అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 లక్షల మంది ముస్లింలు నిరుద్యోగులుగా ఉన్నారని, ఎనిమిదేళ్లుగా వారికి ఎలాంటి సహాయం అందలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

తడి పొడి విధానం సాగుతో అధిక దిగుబడి



సదాశివనగర్: మండలంలోని వజ్జపల్లి గ్రామంలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్స్ సంస్థ సహకారంతో వరిలో తడి పొడి సాగు విధానంపై సర్పంచ్ ఎర్రం నర్సయ్య అవగాహన కల్పించారు. వరి సాగులో మెలకువలను వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్ రావు, మండల కో ఆర్డినేటర్ రమాకాంత్ రావు పాల్గొన్నారు.

అవసరానికి మించి నీటి నిల్వ వద్దు

లింగంపేట: వరి మడుల్లో అవసరానికి మించి నీటి నిల్వను ఉంచకూడదని వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రశాంత్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని పర్మళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొగి పురుగు, అగ్గి తెగుళ్ల నివారణకు మందులు పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్వయ్య శ్రీకాంత్ రెడ్డి, సిద్దిరాములు, రాజాగౌడ్, శ్రీనివాస్, సాయిలు, గంగారెడ్డి తదతరులు పాల్గొన్నారు.

యూరియా అధికంగా వాడొద్దు

గాంధారి: పంటలకు యూరియా అధికంగా వాడితే చీడపీడలు ఆశించి నష్టం జరిగే అవకాశం ఉందని ఎల్లారెడ్డి ఏడీఏ రత్న అన్నారు. శుక్రవారం ఆమె పోతంగల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఏవో నరేష్, ఏఈవోలు పాల్గొన్నారు.

గోదాం నిర్మాణ పనులు ప్రారంభం



భూమి పూజలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

బిచ్కుంద: రైతుల శ్రేయస్సు కోసం రూ. 36 లక్షలతో గోదాం నిర్మాణ పనులు ప్రారంభించినట్లు బిచ్కుంద సొసైటీ చైర్మన్ నాల్చర్ బాలాజీ అన్నారు. శుక్రవారం గోదాం నిర్మాణ పనులకు ఎంపీపీ అశోక్ పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాల సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదవరావు, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్, మాజీ ఏఎంసీ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

వే బ్రిడ్జి కోసం తీర్మానం



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్

ఎల్లారెడ్డి: వ్యవసాయ మార్కెట్ కమిటీతో పాటు నాగిరెడ్డిపేట సబ్ యార్డులో వేబ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కమిటీ తీర్మానం చేశారు. శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మెన్ కాశీ నారాయణ అధ్యక్షతన శుక్రవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మార్కెట్ కమిటీ ఆవరణలో నూతనంగా మరో 12 దుకాణాల నిర్మాణానికి తీర్మాణం చేసినట్లు కార్యదర్శి దూమ్‌దా నాయక్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ సిద్దిరాం రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ సత్యనారాయణ, సొసైటీ చైర్మెన్ నర్సింలు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వండి



గాంధారి: కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి ఒడ్డేపల్లి సుభాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. హాథ్ సే హాథ్ జోడో కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మాదవపల్లి, జువ్వాడి, గుడిమెట్, కరక్‌వాడి , బూర్గుల్, బొప్పజువాడి, తిమ్మాపూర్, రాంపూర్‌గడ్డ గ్రామాల్లో పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో నాయకుల కామెల్లి బాల్‌రాజు, లైన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం చదవాలి



బహుమతులను ప్రదానం చేస్తున్న సిబ్బంది

తాడ్వాయి: ప్రణాళిక ప్రకారం చదివితే ఏదైనా సాధించవచ్చని సర్పంచ్ సంజీవులు పేర్కొన్నారు. శుక్రవారం తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పాటలు, వ్యాసరచన పోటీలు, ఉపాన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి షేక్ సలాం, ప్రిన్సిపాల్ సయ్యద్‌హుస్సేన్, అధ్యాపకులు సంతోష్, శ్రీనివాస్, వీరేషం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి అభినందనలు



కామారెడ్డి అర్బన్: శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను శుక్రవారం కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి.రాజేశ్వర్ అభినందించారు. ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేసినందున ఎన్నిక లాంఛనమే అని రాజేశ్వర్ పేర్కొన్నారు.

రోడ్డు వెడల్పు పనులు నిలిపివేయాలి

- బీఆర్‌ఎస్ నాయకులతో పాటు బాధితుల ఆందోళన



భిక్కనూరులో రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

భిక్కనూరు: మండల కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులను నిలిపివేయాలని బీఆర్‌ఎస్ నాయకులతో పాటు బాధితులు శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. పంచాయతీ పాలకవర్గం తీర్మానం మేరకు పాత జాతీయ రహదారికి ఇరువైపులా 55 అడుగుల కంటే ముందుకొచ్చి చేపట్టిన కట్టడాలను కూల్చి వేస్తున్నారు. దీంతో సింగిల్‌విండో చైర్మన్ గంగ్గళ్ల భూమయ్య, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బోండ్ల రాంచంద్రం, వార్డు సభ్యురాలు బోండ్ల లావణ్య, టీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు బోండ్ల శేఖర్‌లు సర్పంచ్ వేణు, ఉప సర్పంచ్ బోడ నరేషతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అమెరికా నుంచి వచ్చే వరకు పనులను ఆపాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నేతలు, బాధితులు రహదారిపై అరగంట పాటు ఆందోళన చేపట్టి ర్యాలీగా గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని ఈవో సదాశివతో వాగ్వాదానికి దిగారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఉన్న కంటి వెలుగు సిబ్బందిని బయటకు పంపి గేటుకు తాళాలు వేశారు. సీఐ తిరుపయ్య, రాజంపేట ఎస్సై రాజు వచ్చి సమస్య ఉంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆందోళనకారులతో మాట్లాడారు.

అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యం



మర్కల్‌లో మాట్లాడుతున్న ఏనుగు రవీందర్‌రెడ్డి



బాన్సువాడలో మాట్లాడుతున్న పల్లె గంగారెడ్డి

సదాశివనగర్: అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మర్కల్ గ్రామంలో ప్రజా గోస-బీజేపీ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో మచ్చలేని పాలన కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జుకంటి సంగారెడ్డి, ఎంపీటీసీ భైరవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రూపెందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు ఆలె భాస్కర్, నర్సింహారెడ్డి, బాణాల లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, లింగారావు, బత్తుల రాములు, బాపురెడ్డి, భూమేశ్, పైళ్ల క్రిష్టారెడ్డి, భూంరావు, ప్రవీణ్‌యాదవ్, స్వామి గౌడ్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమం

బాన్సువాడ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ ప్రత్యక్ష ఉద్యమం చేపడుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి పేర్కొన్నారు. ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాత బాన్సువాడ సంగమేశ్వర చౌరస్తా వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరంకుశ, అవినీతి, కుటుంబ పాలన సాగిస్తోందని అన్నారు. హక్కుల కోసం పోరాడే రైతుల చేతులకు బేడీలు వేయిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో న్యాయవాది నర్సింహరెడ్డి, నాయకులు కొత్తకొండ భాస్కర్, మల్యాద్రిరెడ్డి, గుడుగుట్ల శ్రీనివాస్, కోనాల గంగారెడ్డి, చీదరి సాయిలు, డాకయ్య, సాయిబాబా, సాయికిరణ్, అనీల్, చీదరి రాజు, గంగారం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనకు ముగింపు పలకాలి



మాట్లాడుతున్న కాటిపల్లి వెంకటరమణారెడ్డి

దోమకొండ: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనకు ముగింపు పలకాలని బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి కాటపల్లి వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రజాగోస బీజేపీ భరోసా యాత్ర పేరుతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ వికసిస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చింతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ నుంచే భవిష్యత్తుకు పునాది



మాట్లాడుతున్న నోడల్ అధికారి షేక్ సలాం

రామారెడ్డి: ఇంటర్ నుంచి భావి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ఇంటర్ విద్య నోడల్ అధికారి షేక్ సలాం పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సెకండియర్ విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అధిక మార్కులు సాధించి ఉన్నత చదువులకు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ మధుశ్రీవాత్సవ, లెక్చరర్లు రాజాగౌడ్, ప్రసాద్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలి



ఆందోళన చేస్తున్న బీఎస్పీ నాయకులు

కామారెడ్డి అర్బన్: జిల్లాలో అర్హులైన పేదవారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఇప్పటికే నిర్మించిన ఇళ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, గంగారాం, రాజేందర్, హరిలాల్, వసంత, సురేష్, రోహిదాస్, రాజు, స్వామి, రాజలింగం, జీవన్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

■ వైభవంగా శివపార్వతుల కల్యాణం

సదాశివనగర్: మండలంలోని ఉత్తునూర్ గ్రామం శ్రీ ఖండేరాయ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం శివ పార్వతుల కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహాలను హన్మాన్ మందిరం నుంచి ఖండేరాయ ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయవ్వ, ఉప సర్పంచ్ శివ పాటిల్, ఎంపీటీసీ రాంచందర్ రావు, వీడీసీ చైర్మన్ రాజేశ్ పాటిల్, పాల కేంద్రం అధ్యక్షుడు దొడ్లె రవి, విండో చైర్మన్ ప్రభాకర్ రావు, ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

■ ఘనంగా బోనాల పండుగ

బిచ్కుంద: మండలంలోని పెద్దదేవాడలో శుక్రవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అందరు కుటుంబ సమేతంగా బాజా భజంత్రీలతో బోనాలు ఊరేగించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శివనందప్ప, మాజీ ఏఎంసీ చైర్మన్ మల్లికార్జున్, సంజీవ్ దేశాయి, నర్సింలు పాల్గొన్నారు.

■ శివాలయంలో ప్రత్యేక పూజలు



కామారెడ్డి రూరల్: దేవునిపల్లి శివాలయంలో శుక్రవారం మహాయజ్ఞం నిర్వహించారు. అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో శివభిక్ష కమిటీ అధ్యక్షుడు నిట్టు నారాయణరావు, ప్రతినిధులు లద్దూరి లక్ష్మీపతియాదవ్ పాల్గొన్నారు.

■ సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం..

మద్నూర్: మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన సంతోషిమాత ఆలయ 36వ వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

■ అయ్యప్ప ఆలయంలో పూజలు

పిట్లం: స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా అయ్యప్ప ఆలయంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి ఆలయంలో..

కామారెడ్డి రూరల్: ఇల్చిపూర్ సరస్వతీ మాత ఆలయంలో అర్చకులు దత్తాద్రిశర్మ, విజయ్‌పాండే, సురేష్‌పాండేల ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

■ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

నాగిరెడ్డిపేట: మండల కేంద్రంలోని గోపాల్‌పేటలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. చీనూర్‌కు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ గంపల వెంకన్న సొంత ఖర్చులతో ఆలయాన్ని నిర్మించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జక్కాపూర్‌లో..

నిజాంసాగర్: మండలంలోని జక్కాపూర్ రామనామస్మరణతో మార్మోగింది. ఆంజనేయస్వామి ఆలయాన్ని ప్రారంభించిన అనంతరం విగ్రహాల ప్రతిష్ఠాపన చేపట్టారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

■ రాజరాజేశ్వరస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ

సదాశివనగర్: మండలంలోని అమర్లబండ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి విగ్రహం పునఃప్రతిష్ఠతో పాటు నవగ్రహాలను ప్రతిష్ఠించారు. అంతకు ముందు విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. సర్పంచ్ లత రాజేశ్వర్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

రాజంపేట: ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీవో బాలకిషన్ సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి ఈ మేరకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రఘురాం, టీఏ బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం లేక ఇబ్బందులు

రాజంపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నాలుగు రోజులు మధ్యాహ్న భోజనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు హెచ్‌ఎం దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్, రాము, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేక ఆరోపణలు

రాజంపేట: మండలంలోని శివాయిపల్లి గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బీజేపీ నాయకుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్ విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రాజంపేటలో మీడియాతో మాట్లాడుతూ వెంకటరమణారెడ్డి స్థాయికి దిగజారి తనపై దూషణలకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠల్‌రెడ్డి, పాండూర్తి సర్పంచ్ గంగకిషన్ జిల్లెల మాల్లారెడ్డి, బాల్రాజ్, రామారావ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

భిక్కనూరు: మండలంలోని మోటట్‌పల్లిలో డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీపీ గాలిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, సర్పంచ్ మోటాటి రాజేశ్వరీ రాజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ ద్యావర సాయిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ బోయిన శ్రీనివాస్, వీడీసీ అధ్యక్షుడు గంధం భిక్షపతి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు సుధాకర్, శంకరయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు..

నాగిరెడ్డిపేట: మండలంలోని ఆత్మకూర్‌లో శుక్రవారం సర్పంచ్ బాల్‌రెడ్డితో కలిసి జెడ్పీటీసీ మనోహార్‌రెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనుతోపాటు పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు తగవు

కామారెడ్డి టౌన్: తాను ఆ కాలంలో ఉంటే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను చంపేవాడిని నాగులారపు వరప్రసాద్ అలియాస్ హమారా ప్రసాద్‌ను దేశ బహిష్కరణ చేయాలని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం, బహుజన సంఘాల ఐక్యవేదిక, బామ్ సేఫ్ నాయకులు డిమాండ్ చేశారు. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదని పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆయన వెనుక ఉండి నడిపిస్తున్న సంస్థలను దేశవ్యాప్తంగా నిషేధించాలని కోరారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల బాబు, కొత్తపల్లి మల్లన్న, బహుజన సంఘాల ఐక్యవేదిక నాయకులు క్యాతం సిద్ధిరాములు, బామ్‌సేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబాసి నరేందర్, బాలయ్య, నాయకులు రాజవర్ధన్, నేరడి నారాయణ, నాంపల్లి, శ్రీనివాస్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.